Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..



epaper.telanganaveena.com | శనివారం, జనవరి 2025 | సంపుటి :2 | సంచిక: 102 | హైదరాబాద్ | పేజీలు: 8 | రూ.3/-

గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కగా మంచినీటి వ్యవస్థ

- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- జలమండిలి బోర్డు

సమావేశంలో సిఎం రేవంత్ 2

మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మంత్రులు

2

శ్రీధర్ బాబు, పొన్నం

హైదరాబాద్,జనవరి3(తెలంగాణ వీణ):

హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం

సంగారెడ్డి,జనవరి 3 (తెలంగాణ వీణ):

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

అధికార మత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు

బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు

కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా

2



నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నే : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 3 (తెలంగాణ వీణ):

మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియా లోని స్వాభిమాన్ అపార్ట్ మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబి దారులకు ఇంటి తాళాలు అందజేశారు.

ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం

రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

సంపాదకీయం

పథకాల అమలు పక్కాగా సాగాలి !

పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజనాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది.జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది.

మొదటిపేజీ తరువాయి

గ్రేటర్ హైదరాబాద్‌లో ప్క్కగా మంచినీటి వ్యవస్థ

హైదరాబాద్,జనవరి3 (తెలంగాణ వీణ):

రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్‌స్టలెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ÷-రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్టిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. ల్గ÷దరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశిరచిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్‌స్టలెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయారు చేయించాలని చెప్పారు. ంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

మొదటిపేజీ తరువాయి

అధికార మత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

హైదరాబాద్,జనవరి3(తెలంగాణ వీణ):

అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని...పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన,కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ ఫూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి ఫూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

రీజినల్ రింగ్ రోడ్డుపై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జనవరి3(తెలంగాణ వీణ):

సచివాలయంలో రీజనల్ రింగ్ రోడ్డు, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మొదటిపేజీ తరువాయి

ఇది ప్రజాప్రభుత్వం కాదు..

కోతల ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి3(తెలంగాణ వీణ):

ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టే? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

పింఛన్‌దారులకు ఈపీఎఫ్‌ఓ గుడ్‌న్యూస్

ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ పొందేలా చర్యలు

న్యూఢిల్లీ,జనవరి3(తెలంగాణ వీణ):

ఈపీఎస్ పింఛన్‌దారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్ చెప్పింది. దేశంలోని ఎక్కడి నుంచైనా, ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ తీసుకునేందుకు వీలు కల్పించింది. ఇందుకోసం తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ సిస్టమ్‌నుదేశంలోని అన్ని ప్రాంతీయ కార్యాలయాలకు విస్తరించినట్లు కార్మిక మంత్రిత్వశాఖ తెలిపింది. దీనివల్ల 68 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనకరమని పేర్కొంది. ప్రస్తుతం పెన్షన్ పంపిణీ వ్యవస్థలో డీసెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉంది. దీని వల్ల ప్రస్తుతం ఈపీఎఫ్ఓ జోనల్/ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 బ్యాంకులతో మాత్రమే ఒప్పందాలు కలిగి ఉన్నాయి. దీంతో పింఛను ప్రారంభ సమయంలో పింఛనుదారులు ధ్రువీకరణ కోసం సంబంధిత బ్యాంక్‌కు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. కొత్తగా తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ విధానం వల్ల బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం తప్పింది. అంతేకాదు పింఛన్ విడుదలైన వెంటనే ఆ మొత్తం ఖాతాలో జమ అవుతుంది. సెంట్రలైజ్డ్ వ్యవస్థ వల్ల పెన్షనర్లు దేశంలోని ఏ ప్రాంతానికి మారినా ఇబ్బంది ఉండదు. ఒక ఆఫీసు నుంచి ఇంకో ఆఫీసుకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌ను బదిలీ చేయాల్సిన అవసరం లేదని కార్మిక శాఖ తెలిపింది. ఏ బ్యాంక్‌కు చెందిన ఏ శాఖ నుంచైనా పింఛన్ పొందే వీలుంటుందని తెలిపింది. ముఖ్యంగా రిటైర్మెంట్ తర్వాత సొంత ప్రాంతాలకు తరలివెళ్లే వారికి సెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంది. తొలుత అక్టోబర్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. నవంబర్‌లో రెండో దశ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టారు. జనవరి 1 నుంచి పూర్తి స్థాయిలో దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని వెల్లడి

క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

హైదరాబాద్,జనవరి3(తెలంగాణ వీణ):

తమ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పు÷-లలెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా పు÷-లలెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

మాజీ మంత్రి హరీష్ రావుని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రామ్ నర్సింహా గౌడ్

నానాక్ రామ్ గూడా

తెలంగాణ వీణ/ఓయూ:

నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావుని తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజెసిన, భారస పార్టీ రాష్ట్ర నాయకుడు,గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్.ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి రంగారెడ్డి జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున ప్రతి ఒక్కరికి భవిష్యత్ లో అధిష్టానం తగిన ప్రాధాన్యత ఇస్తుందని,ఎవరు ఆదైర్య పడవద్దు అని,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలలోకి బలంగా తీసుకుపోవలసిన బాధ్యత పార్టీలోని ప్రతి ఒక్కరికి ఉందని హరీష్ రావు గారు అన్నారు.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ సోదరి కల్వకుంట్ల కవిత కు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

తెలంగాణ వీణ/ఓయూ:

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ సోదరి కల్వకుంట్ల కవితని తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజెసిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్

చదువుల తల్లి సాయిత్రిబాయి పూలే

ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలని : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 3 (తెలంగాణ వీణ):

ప్రతి ఒక్కరూ చదువుల తల్లి, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారుసమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు, ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా టీచర్స్ డే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఆర్ట్స్ కాలేజ్ ముందు ఘనంగా నిర్వహించడం జరిగింది

తెలంగాణ వీణ/ఓయూ:

సావిత్రి బాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నామనీ, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అని నాయకులు అన్నారు, సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని ఉస్మానియా యూని వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద వివిధ పార్టీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. 200 సంవత్సరాల క్రితం సావిత్రిబాయి పూలే చేసిన సేవలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం గర్వకారణం అన్నారు. మహిళా అక్షరాస్యత కోసం పాటుపడిన మొట్టమొదటి మహిళ అని కొనియాడారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి సమాఖ్య (%ఎూ%) రాష్ట్ర అధ్యక్షుడు హరీష్ గౌడ్,సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థాపకులు చామకూర రాజు, జాతీయ ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్, ఓయూ నిరుద్యోగ జేఏసీ నాయకుడు మండ్ల రవి,ధర్మపురి శంకర్ ఓబీసీ విద్యార్థి సంఘ నాయకులు రమేష్ యాదవ్, బీసీ సంఘ నాయకులు జక్కుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నేడు ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జరిగే బీసీమహా సభకు భారీగా తరలివెళ్ళిన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బిఆర్ఎస్వి నాయకుడు మధు ఆధ్వర్యంలో విద్యార్థులు

తెలంగాణ వీణ/ఓయూ:

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నేడు ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జరిగే బీసీ సభకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జాగృతి నాయకుడు లింగం. బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు మన అశోక్ యాదవ్ కార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ బీసీ కులాలు కుల సంఘాల నాయకులు సభ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల మాదిరిగా మళ్లీ తెలంగాణ లో బీసీలను మోసం చేయకుండా అందరం అప్రమత్తంగా ఉండాలన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాంగ్రెస్ నాయకులు ప్రకటించారని, అధికారం వచ్చిన ఆరు నెలల లోపే బీసీ కుల గణన అని చెప్పి కేవలం అసెంబ్లీ తీర్మానంతోనే సరిపెట్టరాన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన మేరకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం పై ఆలోచన చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు దండేము ఆనందం జాగృతి నాయకులు భక్కాతట్ల వెంకట్ యాదవ్ నవీన్ ఓయూ నాయకులు అరుణ్ యాదవ్ సాయి యాదవ్ క్రాంతి పవన్ మహేష్ బి ఆర్ ఎస్ వి నాయకులూ రమేష్ గౌడ్. బొల్లు నాగరాజు. శ్రీకాంత్.పవన్. సాయి. రాఘవ.తదితర విద్యార్థి నాయకులూ పాలుగోన్నారు ...

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...

తెలంగాణవీణ, కాప్రా

దేశం లో అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కారించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ అధ్వర్యంలో కమలా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతు దేశ భవిష్యతుని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం మని కొనియాడారు. కార్యక్రమం లో ఏఎస్.రావునగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి , అజీజ్, శ్రీకాంత్ రెడ్డి,లింగ స్వామి, సత్యనారాయణ , నరసింహ, బాషా, అనిల్ ,మామిడి శ్రీనివాస్, మహబూబ్ పీర్, రావు ,భవానీ, ఉష, సునీత, పద్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కాప్రా సర్కిల్ కు చెందిన సీనియర్ నాయకులు అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారులు పి. శ్రవణ్ కుమార్ గౌడ్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ...

తెలంగాణవీణ, చౌటుప్పల్

తరతరాల చీకటిని తరిమికొట్టి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు విపంచి ఫౌండేషన్ – తెలంగాణ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని వివేకానంద కోచింగ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం, సమ సమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకమని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత నకిరేకంటి సతీష్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందం పబ్బతి సిద్ధార్థ, టి.మానస, అమీషా, ముశం నిఖిత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి...

తెలంగాణవీణ, కాప్రా

మేడ్చల్ జిల్లా గుడ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్ల కోయిల్లోని సీఎంఆర్ కళాశాలలో విద్యార్థినిల హాస్టల్ బాత్రూంలో మొబైల్ ఫోన్ ఉంచి విద్యార్థినిల వీడియోలను చిత్రీకరించటం హేయమైన చర్యనీ, దీన్ని అందరూ ఖండించాలని సిపిఐ ఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి సత్యం పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల హాస్టల్ లో భద్రత వైఫల్యం వలన యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందన్నారు. దీనికి పూర్తి బాధ్యత సీఎంఆర్ కాలేజీ యాజమాన్యం , మల్లారెడ్డి బాధ్యతవహించాలన్నారు. ఈ పని చేసిన ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని హాస్టల్స్ లో భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. హాస్టల్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. లక్షలు ఖర్చుపెట్టి తల్లిదండ్రులు వారి పిల్లలను హాస్టల్స్ లో ఉంచితే యాజమాన్యం భద్రతా విషయంలో అలసత్వం వహిస్తూందనీ, దీనిపై సమగ్రంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం హాస్టల్స్ లో భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు.

04 శనివారం, జనవరి 2025
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
హైదరాబాద్

సావిత్రిబాయి పూలే స్టేట్ లెవెల్ మహిళా ప్రతిభ పురస్కార గ్రహీత గా గుడిస ధనశ్రీ

తెలంగాణ వీణ/తార్నాక:

సావిత్రిబాయి పూలే 194వ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ సమన్వయకర్త జాజుల శ్రీనివాస్ గౌడ్ సభాధ్యక్షులు బి మని మంజరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొన్నం ప్రభాకర్ బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్రము, ధనసరి సీతక్క పంచాయితీరాజ్ శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్రము,డాక్టర్ కే లక్ష్మణ్ , రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు బండ ప్రకాష్,డిప్యూటీ చైర్మన్ శాసన మండలి,వి.శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రివర్యులు,వి హనుమంతరావు, మాజీ పార్లమెంటు సభ్యులు,వంగాల ఈశ్వరయ్య,జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, బాలలక్ష్మి, మెట్టు సాయికుమార్ లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళల ఉన్నతికి మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందించినటువంటి వారిని గుర్తించి రాష్ట్రస్థాయిలో బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. అందులో భాగంగా ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ధనశ్రీ ని ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధనశ్రీ అవార్డు గ్రహీత మాట్లాడుతూ.... మహిళలు బాలికల విద్యకు ఆదిరాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. కుల వివక్ష పితృ స్వామిక వ్యవస్థ పోకడలపై పోరాడి వీరనారిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి జీవితం విద్యార్థులు ముఖ్యంగా ప్రజలందరూ కూడా ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆమె ఆదర్శలో ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలు అందరు కూడా తమ వంతు పాత్రను పోషించాలని స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతి లింగ వివక్షకుల

అసమాన తలపై పూలే దంపతుల అలుపెరగని పోరాటాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ప్రకటించినటువంటి ఈ అవార్డును తనను ఎంపిక చేయడం పట్ల గర్వంగా ఉందని అంతేకాకుండా ఈ యొక్క అవార్డు స్వీకరించడంతో మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. ఈ అవార్డు రావడం పట్ల కుటుంబీకులు, సన్నిహితులందరూ కూడా సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది.

సావిత్రిబాయి ఫూలే సేవలు చిరస్మరనీయం- చైర్మన్ చంద్రారెడ్డి

తెలంగాణవీణ, కీసర :

భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే చేసిన సేవలు చిరస్మరనీయమనీ, వారి ఆశయాలను కొనసాగించెందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. శుక్రవారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి ఫూలే తన జీవితాన్ని మహిళల హక్కుల కోసం, బాలికల విద్యకోసం, సామజిక దూరచారాలను రూపుమాపడం కోసం అంకితం చేసిందని కొనియాడారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీసీ రాములు, ఉపాధ్యాయులు వనజ, రాజ్యలక్ష్మి, అరవింద్ లు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

తెలంగాణ వీణ, చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి, మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ కూడా ముందుకు వెళ్లాలని, అన్ని రంగాలలో విజయం సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు రాధ, రమా, రమాదేవి, భవాని, శ్రీవాణి, శారద, రేఖ, ఉమామహేశ్వరి, ఉమాదేవి, శృతి, కవిత, మౌనికా తదితరులు పాల్గొన్నారు.

నాచారం లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

నివాళులర్పించిన మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..

తెలంగాణ వీణ/నాచారం:

స్త్రీ అభ్యుదయవాది,అణగారిన వర్గాలకు అండగా నిలబడిన శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నాచారం డివిజన్ పరిధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ..ఆధునిక భారత తొలిమహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నివాళు లర్పించడం జరిగిదని. పీడత వర్గాల అభ్యున్నతికి,ముఖ్యంగా దళిత బహుజన మహిళా విద్యకు తన జీవితాన్ని ధారబోసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అన్నారు.మహిళల అభ్యున్నతికి కృషి చేసిన ఆ తల్లి జయంతిని ప్రజా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వకారణమన్నారు.బహుజనుల పాలిట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గోపాల్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో హన్మంత్ బిరాదర్, చంద్రమౌళి, నవీన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి,క్రాంతి కుమార్, మంజుల వాణి, ఇతర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

భట్టి పర్యటనలో జగ్గారెడ్డి డుమ్మా

గ్రూపు విభేదాలు రాజుకుంటున్నాయని సర్వత్రా చర్చలు

హైదరాబాద్, జనవరి 3 (తెలంగాణ వీణ):

సంగారెడ్డిలో జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఐఐటీ ఐదరాబాద్‌లో జరిగిన ఓ అధికారిక కార్యక్రమానికి భట్టి హాజరయ్యారు. అయితే సంగారెడ్డి జిల్లాలో ఏ అధికారిక కార్యక్రమం జరిగినా ముందుండే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సదరు మీటింగ్‌కు డుమ్మా కొట్టడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. జగ్గారెడ్డి మీటింగ్‌కు హాజరు కాకపోవడంపై ఆ పార్టీ వర్గాల్లో విస్తృతమైన చర్చ జరుగుతున్నది. హైదరాబాద్ ఐఐటీలో ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకున్న కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి హాజరయ్యారు. అయితే ఈ ప్రోగ్రామ్‌కు జగ్గారెడ్డి మాత్రం అటెండ్ కాలేదు. దీంతో ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఇదే హాట్ టాఫిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు ముమ్మరమయ్యాయని, సీఎం పదవి కోసం భట్టితో పాటు మరికొందరు సీనియర్ నాయకులు అంతర్గతంగా కొద్ది రోజుల నుంచి పావులు కదుపుతున్నారని కాంగ్రెస్ నేతలే బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన జగ్గారెడ్డి అందుకే సదరు కార్యక్రమానికి హాజరు కాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. తనకు రెండో పవర్ సెంటర్‌గా ఎవరు ఉండొద్దనే కోణంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే జగ్గారెడ్డిని అటెండ్ కాకుండా అడ్డుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మునుముందు రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయోనని ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

మన్నె సుబ్రహ్మణ్యంకు ఘన నివాళులు...

తెలంగాణవీణ,కీసర :

ప్రముఖ పారిశ్రామిక వేత్త, ప్రగతి ఇండస్ట్రీస్ అధినేత, సమాజ సేవకులు మన్నె సుబ్రహ్మణ్యంమృతి ఎంతగానో కలచివేసిందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కీసర మండల టీడీపీ ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీలోని ఎంవైఆర్ గార్డెన్లో పార్టీ సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. సుబ్రహ్మణ్యం కమ్మ సంఘానికి పెద్దగా వ్యవహరిస్తూ, పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారన్నానీ, ఆయన అకాల మరణం ఎంతగానో కలచి వేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, టీజీకే మూర్తి, కొత్త రామారావు, సుంకర వెంకటేష్ , కొండ జంగారెడ్డి, మాదిరెడ్డి యాదిరెడ్డి, నాగభైరవ సాంబశివరావు, రాములు యాదవ్, ముప్పు రామ్ రెడ్డి, ఉమా శంకర్ గౌడ్, ముప్పా రామారావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఎన్ కృష్ణారావు, సతీష్ బాబు, ప్రవీణ్, అనంత రెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, చిన్నం రాజ్ సాయినాథ్ గౌడ్, కిష్టన్నగారి లింగం, కోటి రంగారావు, విగ్నేష్ లు పాల్గొన్నారు.

జెన్‌కో కార్యాలయం వద్ద అభ్యర్థుల ధర్నా

హైదరాబాద్, జనవరి 3 (తెలంగాణ వీణ):

టీజీ జెన్‌కోలో కొలువుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో జెన్‌కో రాతపరీక్షలో ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులంతా.. నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిన్న జెన్‌కో కార్యాలయం వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జెన్‌కో అభ్యర్థుల ఆందోళనలపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. టీజీ జెన్‌కోలో ఏం జరుగుతుంది..? అపాయింట్‌మెంట్ లెటర్స్ ఎందుకివ్వడం లేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. జెన్‌కోలో ఏఈ, కెమిస్ట్ పరీక్ష రాసి, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఎంతకాలం ఎదురుచూపులు చూడాలని ఆర్ఎస్పీ నిలదీశారు. టీచర్లు, స్టాఫ్ నర్సులు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, గ్రూప్ 4 అభ్యర్థులందరికీ నియామక పత్రాలు ఇచ్చి, వీరికి మాత్రమే ఎందుకు ఇవ్వడం లేదు? అని అడిగారు. సీఎండీ, ఇతర అధికారులేమో ప్రభుత్వం ఇవ్వాలి.. మా చేతిలో ఏం లేదంటరు.. సంబంధిత మంత్రి గారేమో నాలుగు సార్లు కలిసినా పట్టించుకోరు. పరీక్ష నిర్వహిస్తారు.. ఫలితాలు విడుదల చేస్తారు.. వెరిఫికేషన్ చేస్తారు.. ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుంటరు.. ఆఖరికి బాండ్ పేపర్ కూడా రాయించుకోని రోడ్ల మీద వదిలేస్తరా..? వాళ్లు ఏం పాపం చేసిండ్రు..? వీళ్లు తెలంగాణ ప్రాంతీయులు కాదా..? లేదంటే వీల్లు కూడా నాలుగువేల మంది సర్వ శిక్ష అభియాన్ టీచర్ల మాదిరిగా, రోడ్ల మీద టెంట్లు వేసుకొని ధర్నాలు చేయాలా? ఆలస్యం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే??? ఇట్లనే ఉంటే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పారదోలడం ఖాయం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

భారతీయ మజ్దూర్ సంఘ్ కాలమానిని అవిష్కరణ...

తెలంగాణవీణ , మల్కాజిగిరి

భారతీయ మజ్దూర్ సంఘ్ కాలమానిని శుక్రవారం డిఫెన్స్ కాలనీలోని సంఘ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కొసం నిరంతరం సమిష్టిగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ డి. దశవర్ధన్, సలహాదారుడు ఎ.చెన్నకేశవరావు , ఎ. రాము మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా కార్యదర్శి ధనుంజయ గౌడ్, సంయుక్త సలహాదారుడు బి.కుమార్ జనరల్ సెక్రెటరీ వి.సుదర్శన్ గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వై.రాజు , వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ .పోచయ్య , బి.యాదగిరి , ఆర్. రమణ, సంయుక్త సెక్రటరీ ఈ .రవికుమార్ ఎన్ టీ పాండు , ఎన్ .నాగేశ్వరరావు,ఆర్.భాస్కర్ , ఆర్గనైజర్ సెక్రెటరీ యు.రామారావు ఎన్ .యాదగిరి, జీ నాగేశ్వరరావు, ఎన్ . వెంకట్రావు ఆఫీస్ సెక్రటరీ కే..బ్రహ్మచారి, ట్రెజరర్ ఆర్వీ శేషయ్య , జీ. రవీందర్, కమిటీ సభ్యులు కె. వెంకట్ , ఎస్ నాగరాజ్ , శ్యామ్ లు పాల్గొన్నారు.

రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు

: బీవీ రాఘవులు

సంగారెడ్డి, జనవరి 3 (తెలంగాణ వీణ):

రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలు పన్నుతున్నది. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు . అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. కస్తూర్బా గాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లపై దృష్టి సారించాలి. ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

ఎన్‌కౌంటర్లలో ముగ్గురు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్, జనవరి 3 (తెలంగాణ వీణ):

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గరియాబాద్ జిల్లా ఇందగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సొర్నామల్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోలు హతమయ్యారు. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో స్థానిక పోలీసులు, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఒడిశాలోని నవరంగపూర్‌కు చెందిన సైనికులు కూడా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు నక్సలైట్లు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్ NEWS
04 శనివారం, జనవరి 2025

నాగారం మున్సిపాలిటీలో రూ.1.56కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం...

మున్సిపల్ ను ఆదర్శవంతగా తీర్చిదిద్దుతా - ఎమ్మెల్యే మల్లారెడ్డి

తెలంగాణవీణ, కీసర:

నాగారం మున్సిపల్ ను ఆదర్శవంతంగా తీర్చిదద్దేందుకు తన వంతు కృషి చేస్తానని మేడ్చల్ ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో శుక్రవారం రూ. 1.56 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. మున్సిపాల్ పరిధిలోని వార్డు నెంబరు 5,6,7లోని పలు కాలనీలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అత్యధిక నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాననీ, సొంత నిధులతో నియోజకవర్గంలోనిపలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలన్ని దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్, అనంత రెడ్డి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, బిజ్జ శ్రీనివాస్, సుమిత్ర సురేష్, కో ఆప్షన్ సభ్యులు స్వప్న, నాయకులు తెల్ల శ్రీధర్, నిమ్మల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు సాయినాథ్ గౌడ్, నాయకులు అంజయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి



తెలంగాణవీణ - కూకట్ పల్లి...

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అనంటూ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని, అభివృద్ధి పథంలో పయనించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, శుక్రవారం నాడు తన కార్యాలయంలో, వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు, ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త కవి అని అన్నారు, ఆమె భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమాతాబేధాలు లేకుండా, సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే, తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైఖేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు, నసీరుద్దీన్, కిరణ్ నాయుడు, గిరి నాయుడు, రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు

వేలిముద్రలు సేకరించిన పోలీసులు - ఆందోళనలతో విద్యార్థినుల తల్లిదండ్రులు

మేడ్చల్,జనవరి3(తెలంగాణ వీణ):

మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాలలో వసతిగృహ స్నానాల గదిలో వీడియోలు చిత్రీకరించారంటూ విద్యార్థినులు చేసిన ఆరోపణలపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. కాగా హాస్టల్ బాత్‌రూమ్‌లో సీసీ కెమెరాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. విద్యార్థినుల తల్లిదండ్రులు ఇక్కడకు చేరుకోవడంతో ఆందోళన తీవ్రం అయ్యింది. తమ పిల్లల భవిష్యత్ ఏం కానుందో అన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. హాస్టల్ వార్డెన్ సహా ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వారి వేలిముద్రలను దర్యాప్తు బృందం సేకరించింది. మరోవైపు కళాశాలకు యాజమాన్యం మూడు రోజులపాటు సెలవులు ప్రకటించింది. వసతిగృహ స్నానాల గది వెంటిలేటర్ నుంచి తమను వీడియో తీశారంటూ మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల ఐటీ క్యాంపస్ విద్యార్థినులు బుధవారం ఆందోళనకు దిగగా ఎన్ఎస్‌యూఐ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు, బీజేవైఎం నేతలు మద్దతు పలకడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. యాజమాన్యానికి నోటీసు జారీ చేసింది. కమిషన్ కార్యదర్శి పద్మజా రమణ వసతిగృహానికి వచ్చి విద్యార్థుల నుంచి సమాచారం సేకరించారు. గర్ల్స్ హాస్టల్‌లో అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు ఆగంతకులు తీశారని ఫిర్యాదు వచ్చాయి. ఇప్పటికే హాస్టల్ వార్డెన్‌తో సహా ఏడుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పలు ఫింగర్ ప్రింట్‌లను కూడా పోలీసులు సేకరించారు. ఫింగర్ ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఆడపిల్లల వీడియోలు బయటకి పోతాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నుంచి వచ్చే రిపోర్ట్‌పైనే ఈ కేసు ఆధారపడి ఉంది. తాము స్నానం చేస్తుండగా వీడియోలు తీశారని.. బాత్ రూమ్‌లల్లో కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినిలు ఆందోళన బాట పట్టారు. గత రెండు రోజులుగా విద్యార్థినిలు నిరసనకు దిగారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు విద్యార్థినిల ఆందోళనకు ఎన్ఎస్‌యూఐ నాయకులు మద్దతు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు కూడా సీఎంఆర్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థినులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మరోవైపు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస రెడ్డి అక్కడకు చేరుకుని విద్యార్థినిలతో మాట్లాడారు. ఆందోళనను విరమించాలని కోరారు. అయితే తమకు న్యాయం జరిగే వరకు ఆందోళనను విరమించేది లేదని విద్యార్థినులు స్పష్టం చేశారు.

6న చర్లపల్లి టర్మినల్ ప్రారంభోత్సవం

వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ

హైదరాబాద్,జనవరి3(తెలంగాణ వీణ):

ఆధునికీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 6వ తేదీన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. దీంతో సికింద్రాబాద్‌పై భారం తగ్గనుంది. రైళ్లను ఇక చర్లపల్లి వరకు కొనసాగిస్తారు. గత ఏడాది డిసెంబరు 28న ఈ టెర్మినల్‌ను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌ల చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఆ కార్యక్రమం వాయిదా పడింది. కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టులో కీలక పనులు గత నెలలో పూర్తయ్యాయి. దీంతో దేశంలో మిగతా ప్రాంతాల నుంచి కశ్మీర్ లోయకు రైళ్లు నడిపేందుకు మార్గం సుగమమైంది. ఈ అనుసంధాన ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని మోదీతో ఈ నెల 6వ తేదీన ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంగా చర్లపల్లి టెర్మినల్‌ను కూడా ప్రారంభించాలని ప్రధానిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌లు కొద్దిరోజుల క్రితం కలిసి కోరగా అందుకు ఆయన అంగీకరించారు. చర్లపల్లిలో జరిగే ప్రారంభోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కశ్మీర్‌లో జరిగే కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొంటారు. కశ్మీర్‌కు ఓ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు, రెండు మెయిల్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభించే అవకాశం ఉంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రైలును ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ రైలు కాజీపేట స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. ఈ రైలును ప్రవేశపెట్టడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

కుంభమేళాకు ప్రత్యేక వెబ్‌పేజీ

న్యూఢిల్లీ, జనవరి 3 (తెలంగాణ వీణ):

జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తా బవుతోంది. మహా కుంభ మేళాకు తరలివచ్చే భక్తుల సౌక ర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. కుంభమేళా నేపథ్యంలో ప్రత్యేక వెబ్‌పేజీని రూపొందించినట్లు తెలిపింది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

మెదక్, జనవరి 3 (తెలంగాణ వీణ):

మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, ఆటో ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన నర్సాపూర్ పట్టణ సమీపంలోని మెదలమ్మ గుడి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రెండు ఆటోలను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పాఠశాలలకు ఆదివారాలు కాకుండానే తొమ్మిది సెలవులు

హైదరాబాద్, జనవరి 3 (తెలంగాణ వీణ):

కొత్త ఏడాది మొదటి నెలలోనే ఆదివారాలు కాకుండా ఏకంగా తొమ్మిది సెలవులు వచ్చాయి. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని పాఠశాలలకు 2025 జనవరిలో తొమ్మిది సెలవులు ఉండబోతున్నాయి. పబ్లిక్ హాలీడేస్, పండగ సెలవులు, జయంతి వేడుకలు అన్నీ కలిపి ఏకంగా తొమ్మిది రోజులపాటు సెలవులు రావడంతో విద్యార్థులు ఉబ్బితబ్బిపోతున్నారు. తెలంగాణ క్యాలెండర్ ప్రకారం జనవరి నెలలో నాలుగు సాధారణ సెలవులు ఉన్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న, భోగి పండగ నేపథ్యంలో జనవరి 13న, సంక్రాంతి సందర్భంగా జనవరి 14, గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో జనవరి 26న సెలవులు ఉన్నాయి. ఈ సెలవుల్లో హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేయనున్నారు. ఆదివారాలు, సాధారణ సెలవులు కాకుండా మరో మూడు ఆప్షనల్ హాలిడేస్‌ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. హజ్రత్ అలీ జయంతి సందర్భంగా జనవరి 14న, కనుము నేపథ్యంలో జనవరి 15న, షబ్-ఎ-మెరాజ్ జన్మదినం సందర్భంగా జనవరి 25న ఆప్షనల్ హాలీడేస్ ఇచ్చింది. అలాగే సెకండ్ సాటర్ డే సందర్భంగా మరో సెలువు విద్యార్థులకు ఇవ్వనున్నారు. జనవరి 14న హజ్రత్ అలీ పుట్టినరోజు సెలవుదినం కాగా, అదే రోజు సంక్రాంతి పండగ వచ్చింది. అయితే తెలంగాణలోని అన్ని పాఠశాలలు ఆప్షనల్ హాలీడేస్ ప్రకారం మూసివేయరు. షబ్-ఎ-మెరాజ్ జయంతికి మైనారిటీ పాఠశాలలకు మాత్రమే సెలవు ఇవ్వనున్నారు. దీంతో ఆదివారాలు కాకుండా ఏకంగా 9 రోజులు విద్యార్థులకు సెలవులు వచ్చినట్లు అయ్యింది. ఇన్నేసి సెలవులు ఉండడంతో విద్యార్థులు ఎగిరి గంతేస్తున్నారు.

ఆత్మహత్యలే పరిష్కారం కాదు : ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,జనవరి 3 (తెలంగాణ వీణ):

చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడవద్దని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవల వరుసగా పోలీసుల ఆత్మహత్యల నేపథ్యంలో ఆయన స్పందించారు. అనవసర విషయాల్లో తలదూర్చి మనస్తాపాలకు లోను కావొద్దన్నారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ కుటుంబాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎవరి ఎవరికి చెప్పకుండా ఉంటే అవి ఆత్మహత్యలకు పురిగొల్పుతాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీసు సిబ్బందికి తగిన కౌన్సెలింగ్, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో గత 30 రోజుల్లోనే ఆరు మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ పరంపర ఇంతటితో ఆగాలి అని ఆయన అన్నారు.

ప్రజాభవన్‌లో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన

హైదరాబాద్, జనవరి 3 (తెలంగాణ వీణ):

ప్రజా భవన్‌లో 2008 డీఎస్సీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ నియామక పత్రాలు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ.. 2008 డీఎస్సీ అభ్యర్థుల కోసం జీవో నెంబర్ 9 తెచ్చి క్యాబినెట్ అప్రూవల్ చేసి కూడా సంవత్సరం గడిచింది.. అయినా తమకు ఉద్యోగాలు ఇవ్వలేదు అని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండోసారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి కూడా 100 రోజులు కావొస్తుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఒరిజినల్స్ తీసుకోని 4 నెలలు అవుతుంది.. ఒరిజినల్స్ సర్టిఫికెట్స్ లేనందున బయట ఉద్యోగాలు కూడా చేసుకోలేకపోతున్నామని, ఇంట్లో వాళ్లపై ఆధారపడలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
04 శనివారం, జనవరి 2025
జనరల్ NEWS

ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి

పథకం పొడించిన నేపథ్యంలో రైతుల్లో చర్చ చేయాలి

న్యూఢిల్లీ,జనవరి3(తెలంగాణ వీణ):

2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు.

వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ (ఈఎం÷) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్ జఇ÷ూ-÷ఇఅఊ, చిఎఔఆ÷ూ వంటి సాంకేతిక కార్యక్రమాలకు అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జఇ÷ూ-÷ఇఅఊ విస్తృత అమలుతో, పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈశాన్య రాష్ట్రాల రైతులందరినీ ప్రాధాన్యతా ప్రాతిపదికన సంతృప్తిపరిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, మరింత ముందుకు సాగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, ఈ పథకం స్వచ్ఛందంగా, ఈశాన్య రాష్ట్రాలలో స్థూల పంటల విస్తీర్ణం తక్కువగా ఉన్నందున, అవసరమయ్యే నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

ట్రంప్ రాకకు ముందే అనేక డిమాండ్లు

ఓపిటిపై అప్పుడే మొదలైన ఆందోళనలు

వాషింగ్టన్,జనవరి3(తెలంగాణ వీణ):

ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు.. ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

వైకుంఠ ద్వారదర్శనం కోసం ఏర్పాట్లు

తిరుమల,జనవరి3(తెలంగాణ వీణ):

తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

త్వరలోనే వందేభారత్ స్వీపర్ రైళ్లు

180 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు

అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు-కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్

న్యూఢిల్లీ,జనవరి3(తెలంగాణ వీణ):

త్వరలోనే వందేభారత్ స్వీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీటర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. మరికొన్ని



నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార

వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ-ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్డా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్డా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.

సిడ్నీలోనూ తేలిపోయారు..

మరోసారి నిరాశపరిచిన భారత బ్యాటింగ్ ?

తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు ఆలౌటైన టీమిండియా-తొలి వికెట్ కోల్పోయిన ఆసీస్

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 5వ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు ఆలౌటైన భారత జట్టు.. అనంతరం ఆటముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టుకు బిగ్ షాక్ ఇచ్చింది. 2 పరుగుల వద్ద ఉస్మాన్ ఖవాజాను పెవలియన్ చేర్చిన బుమ్రా ఊహించని షాక్ ఇచ్చాడు. ఇక తొలి రోజు ఆట ముగిసే సమయానికి సామ్ కొన్‌స్టాస్ 7 పరుగులతో నాటౌట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు టాస్ గెలిచిన భారత జట్టు కేవలం 185 పరుగులకే ఆలౌట్ అయింది. టీమ్ ఇండియా తరపున రిషబ్ పంత్ అత్యధికంగా 40 పరుగులు చేశాడు. 26 పరుగుల వద్ద రవీంద్ర జడేజా ఔటయ్యాడు. శుభ్‌మన్ గిల్ 20 పరుగులు చేయగా, విరాట్ కోహ్లీ 17 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్ బోలాండ్ 4 వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్ 3 వికెట్లు తీశాడు. పాట్ కమిన్స్ 2 వికెట్లు తీశాడు. నాథన్ లియాన్ ఖాతాలో ఒక వికెట్ చేరింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రోహిత్ శర్మ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. రోహిత్ శర్మకు విశ్రాంతి ఇచ్చారు. అయితే గాయం కారణంగా ఆకాశ్ దీప్ ఈ మ్యాచ్ ఆడడం లేదు. శుభ్‌మన్ గిల్ తిరిగి రాగా, ప్రసిద్ధ్ కృష్ణకు అవకాశం లభించింది. రిషభ్ పంత్(98 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 40), రవీంద్ర జడేజా(95 బంతుల్లో 3 ఫోర్లతో 26) టాప్ స్కోరర్లుగా నిలిచారు.చివర్లో బుమ్రా(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22) విలువైన పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్బోలాండ్(4/31) నాలుగు వికెట్లతో చెలరేగగా.. మిచెల్ స్టార్క్(3/49) మూడు వికెట్లు పడగొట్టాడు. ప్యాట్ కమిన్స్(2/37) రెండు వికెట్లు దక్కాయి. నాథన్ లయన్ ఓ వికెట్ తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కేఎల్ రాహుల్(4) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ కాసేపటికే యశస్వి జైస్వాల్(10)ను బోలాండ్ స్టన్నింగ్ డెలివరీతో పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి విరాట్ కోహ్లీ రాగా.. ఎదుర్కొన్న ఫస్ట్ బాల్‌కే అతనికి లైఫ్ లభించింది.ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్‌ను కోహ్లీ వెంటాడగా.. స్లిప్‌లో ఉన్న స్మిత్ వైపు దూసుకెళ్లింది. అయితే అతను బంతిని అందుకునే క్రమంలో నేలకు తాకడంతో అంపైర్ నాటౌటిచ్చాడు. ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఔటయ్యే ప్రమాదం నుంచి కోహ్లీ బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఆచితూచి ఆడాడు. ఓపికగా ఆడిన ఈ జోడీని నాథన్ లయన్ విడదీసాడు. తొలి సెషన్ ఆఖరి బంతికి శుభ్‌మన్ గిల్ అనవసర షాట్‌తో పెవిలియన్ చేరాడు. దాంతో భారత్ 57/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. క్రీజులోకి రిషభ్ పంత్ రాగా.. రెండో సెషన్ ప్రారంభమైన కాసేపటికే కోహ్లీ(17) మరోసారి తన బలహీనతను బయటపెట్టుకున్నాడు. మళ్లీ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని వెంటాడి పెవిలియన్ చేరాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన జడేజాతో కలిసి పంత్ పోరాడాడు. శరీరాన్ని అడ్డుపెట్టి క్రీజులో నిలబడ్డాడు. పిచ్‌పై అనూహ్య బౌన్స్ ఉండటంతో బంతి అనేకసార్లు రిషభ్ పంత్ శరీరానికి తాకింది. 107/4 స్కోర్‌తో టీమిండియా టీ బ్రేక్‌కు వెళ్లింది. చివరి సెషన్‌లోనూ పంత్-జడేజా ఓపికగా బ్యాటింగ్ చేశారు. పదే పదే బంతులు రిషభ్ పంత్‌కు తాకాయి. దెబ్బల వల్లనో ఏమో తెలియదు కానీ 97 బంతులు ఓపికగా ఆడిన పంత్.. అనసవర షాట్‌తో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. ఆ మరుసటి బంతికే నితీష్ కుమార్ రెడ్డి గోల్డెన్ డకౌటయ్యాడు.దాంతో భారత్ కోలుకోలేకపోయింది. కాసేపటికే జడేజా(26) కూడా ఔటవ్వగా.. సుందర్ పోరాడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్నికమిన్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 148 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగింది. ఈ పరిస్థితుల్లో జస్ప్రీత్ బుమ్రా.. ప్రసిధ్ కృష్ణ, సిరాజ్‌లతో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జట్టుకు 185 పరుగుల గౌరవ ప్రదమైన స్కోర్ అందించాడు.భారత్: జస్ప్రీత్ బుమ్రా (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మార్నస్ లాబుస్‌చాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, స్కాట్ బోలాండ్.

ఈ టెస్టు ఓడితే గంభీర్ స్థానం కూడా ప్రమాదంలో పడినట్లే

కోచ్ పదవి నుంచి గౌతమ్ గభీర్‌ను తొలగించే అవకాశం

బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టు సిడ్నీ వేదికగా జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా భారీస్కోరు చేస్తుందనిపించింది. కానీ అలాంటిదేమీ జరగలేదు. 185 పరుగులకే భారత జట్టు చాప చుట్టేసింది. రిషబ్ పంత్ అత్యధికంగా 40 పరుగులు చేశాడు. ఇతర బ్యాటర్లలో ఒక్కరు కూడా చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు. నితీష్ కుమార్ రెడ్డి ఖాతా కూడా తెరవలేకపోయారు. బోలాండ్ 4, స్టార్క్ 3, కమిన్స్ 2, లియాన్ 1 వికెట్లు తీసుకున్నారు. దీంతో తొలి రోజు నుంచి ఆస్ట్రేలియా మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఈ టెస్టు మ్యాచ్‌లోనూ టీమిండియా ఓడిపోతే గౌతమ్ గంభీర్ స్థానం కూడా ప్రమాదంలో పడినట్లే. మీడియా కథనాల ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ప్రధాన కోచ్ పదవి నుంచి గౌతమ్ గభీర్‌ను తొలగించే అవకాశం ఉంది. అతని స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ వచ్చే అవకాశం ఉంది. గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి టీమ్ లో ఏదో తప్పు జరిగినట్లు కనిపిస్తోంది. గౌతీ కోచింగ్‌లో టీమ్ ఇండియా ఆట తీరు బాగా దిగజారిపోయింది. మొదట శ్రీలంకలో వన్డే సిరీస్, తర్వాత న్యూజిలాండ్‌తో 3-0తో టెస్టు, ఇప్పుడు బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్ కూడా కోల్పోవాల్సి వచ్చింది. నివేదికల ప్రకారం, గంభీర్, కెప్టెన్ రోహిత్ మధ్య సత్సంబంధాలు లేవనే టాక్ కూడా ఉంది. వీరి ఆలోచనా విధానం వల్లనే టీమ్ ఇండియా వరుసగా ఓడిపోతోందని అంటున్నారు. గౌతమ్ గంభీర్ శిక్షణ టీమిండియా ఆటగాళ్లకు నచ్చట్లేదని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో దీని ప్రభావం కనిపిస్తోంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు టీమ్ ఇండియా చేరుతుందా లేదా అనేది ఇప్పటికీ ప్రశ్నార్థకమే. ఒకవేళ సిడ్నీ టెస్టులో ఓడిపోతే, టీమిండియా జూన్ నెలలో ఇంగ్లండ్ లో నేరుగా టెస్ట్ సిరీస్ ఆడుతుంది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోసం టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇలాంటి పరిస్థితుల్లో వీవీఎస్ లక్ష్మణ్‌కు టెస్టు జట్టు కోచ్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. వీవీఎస్ లక్ష్మణ్ ప్రస్తుతం జాతీయ క్రికెట్ అకాడమీ అధిపతిగా ఉన్నారు. ఇప్పటికే అతను టీ20ల్లో టీమ్ ఇండియాకు ప్రధాన కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. అయితే ఇప్పుడు అన్ని ఫార్మాట్లలోనూ ఈ హైదరాబాదీ క్రికెటర్ నే ప్రధాన కోచ్ గా చేయాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం.

రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ ముగిసినట్లే!!

5వ టెస్ట్ ప్లేయింగ్ 11లో కనిపించని రోహిత్ పేరు

?

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన చివరి టెస్ట్ ఆడకుండానే రిటైర్మెంట్ చేయనున్నాడా? అందుకు ఔననే సమాధానం వస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చివరి టెస్ట్ అంటే 5వ టెస్ట్ ప్లేయింగ్ 11లో రోహిత్ శర్మ పేరు కనిపించలేదు. ఇప్పటికే పేలవ ఫాం ఓ పక్క, కెప్టెన్సీ వైఫలం మరో పక్కా.. ఇలా ఎన్నో విమర్శల మధ్య మరో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 3 జనవరి 2025 రోజు భారత క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఏదైనా గాయం లేదా మరేదైనా కారణాల వల్ల జట్టు కెప్టెన్ ప్లేయింగ్-11కి దూరంగా ఉండాల్సి రావడం గమనార్హం. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను చేర్చలేదు. ఆ తర్వాత ఇప్పుడు రోహిత్ టెస్ట్ కెరీర్‌పై ప్రశ్నార్థకమైంది. సిడ్నీలోని ఎస్‌సీజీలో జరుగుతున్న చివరి టెస్టు నుంచి రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ తర్వాత, రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ ముగిసినట్లేనని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అతను ఎర్రటి బంతితో టీమ్ ఇండియా కోసం ఆడటం ఎప్పటికీ కనిపించదా అనే ప్రశ్న తలెత్తుతుంది. అవును.. ఇప్పుడు రోహిత్ శర్మ టెస్టు కెరీర్ ప్రమాదంలో పడింది. భారత క్రికెట్ జట్టు అత్యుత్తమ కెప్టెన్‌లలో ఒకరైన రోహిత్ శర్మను సిరీస్ మధ్యలో జట్టు ప్లేయింగ్-11 నుంచి తొలగించారు. అతని ప్రస్తుత ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే, మెల్‌బోర్న్‌లో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్ తనకు చివరిదని చెబుతున్నారు. అతని టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు మ్యాచ్ ఆడకుండానే వీడ్కోలు పలికాడని చెబుతున్నారు. ఇప్పుడు అతనికి వైట్ జెర్సీ ఫార్మాట్‌లో అవకాశం లభించే అవకాశం లేదు. ఎందుకంటే, గత కొంత కాలంగా టెస్టుల్లో హిట్ మ్యాన్ ఆడుతున్న తీరు అతడి టెస్టు కెరీర్‌కు ఫుల్ స్టాప్ పడబోతోందని సూచిస్తోంది. సిరీస్‌లో ఈ అనుభవజ్ఞుడైన ఆటగాడు చాలా పేలవంగా ఆడాడు. 3 టెస్ట్ మ్యాచ్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో అతని బ్యాట్ నుంచి 31 పరుగులు మాత్రమే వచ్చాయి. ఇది మాత్రమే కాదు, అంతకుముందు న్యూజిలాండ్ వర్సెస్ బంగ్లాదేశ్ సిరీస్‌లు కూడా చాలా ఘోరంగా ఉన్నాయి. సిడ్నీలో జరగనున్న చివరి టెస్టు మ్యాచ్ తర్వాత రోహిత్ శర్మ తన టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకోవచ్చని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఇప్పుడు సిడ్నీ టెస్టులో కూడా ఆడలేని పరిస్థితి ఏర్పడింది. టెస్టు ఫార్మాట్‌లో రోహిత్‌పై టీమ్ మేనేజ్‌మెంట్ నమ్మకం కోల్పోయిందని, ఇక్కడి నుంచి రోహిత్ కూడా త్వరలో రిటైర్మెంట్ తీసుకోవచ్చని తెలుస్తోంది.

సుందర్ వికెట్‌పై వివాదం..

థర్డ్ అంపైర్ నిర్ణయంపైఫైర్ అవుతున్న మాజీలు

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్-ఆస్ట్రేలియా మధ్య సిడ్నీలో ఐదో టెస్టు మ్యాచ్ జరుగుతోంది. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ సిరీస్‌లో చివరి టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బౌలర్లు అద్భుతంగా రాణించి తొలిరోజే టీమిండియాను వెన్నుపోటు పొడిచారు. అయితే, ఈ సమయంలో భారత జట్టు ఆల్‌రౌండర్ ఆటగాడు వాషింగ్టన్ సుందర్ వికెట్‌పై వివాదం నెలకొంది. భారత క్రికెట్ జట్టు కీలక బ్యాట్స్ మెన్ మరోసారి విఫలమై పెద్దగా రాణించలేకపోయారు. దీని తర్వాత, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కొంతకాలం పిచ్‌పై నిలవడంలో విజయం సాధించాడు. అయితే, 66వ ఓవర్ చివరి బంతికి పాట్ కమిన్స్‌కు వికెట్ ఇచ్చాడు. సుందర్ కమిన్స్ బౌన్స్ బాల్‌పై పుల్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ బంతి బ్యాట్‌కు దగ్గరగా వెళ్లింది. దీనిపై ఆస్ట్రేలియా ఆటగాళ్లు అప్పీల్ చేయగా, మైదానంలోని అంపైర్ తిరస్కరించడంతో కంగారూ జట్టు కెప్టెన్ రివ్యూ తీసుకుని, స్నికోమీటర్‌ను పరిశీలించిన తర్వాత థర్డ్ అంపైర్ అతడిని ఔట్‌గా ప్రకటించాడు. ఈ వికెట్ తర్వాత సుందర్ తీవ్ర నిరాశకు గురయ్యాడు. దీంతో మరోసారి వివాదాస్పద నిర్ణయంతో భారత బ్యాట్స్‌మెన్ వికెట్ కోల్పోవాల్సి వచ్చింది. వాషింగ్టన్ సుందర్ తొలగింపుపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. ఇక్కడ అభిమానులు కూడా ఆస్ట్రేలియా జట్టును మోసగాళ్లు అంటూ ఆరోపిస్తున్నారు.

మా నాన్న వల్ల నరకం చూశా: ఖుష్బూ

తన తండ్రి లైంగికంగా వేధించాడని ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు నటి జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. తాజాగా ఇదే విషయంపై మరోసారి ఘాటుగా స్పందించారు. తండ్రి వల్ల తన కుటుంబంలో ఎన్నో సమస్యలు చూసిందని అన్నారు. "చిన్నతనంలోనే నేను లైంగిక దాడిని ఎదుర్కొన్నా. నా తండ్రే నాపై ఈ దారుణానికి పాల్పడ్డాడు. నా తల్లి, సోదరులను చిత్రహింసలు పెట్టేవాడు. బెల్టు, చెప్పులు, కర్ర.. ఇలా చేతికి ఏది దొరికితే దానితో కొట్టేవాడు. అమ్మను మరీ దారుణంగా హింసించేవాడు. ఆమె తలను గోడకు కొట్టేవాడు. చిన్నతనంలోనే నేను ఇలాంటి దారుణమైన వేధింపులు చూశా. నాపై జరుగుతున్న దాడి గురించి బయటకు చెబితే వాళ్లను ఇంకెంత నరకయాతనకు గురి చేస్తాడోనని భయపడేదాన్ని.. అందుకే మొదట్లో ఏమీ మాట్లాడలేక ఎన్నో దారుణాలు భరించా. చెన్నైకు వచ్చి నా కాళ్లపై నేను నిలబడిన తర్వాత నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. ఆ తర్వాతే ఆయనకు ఎదురు తిరగడం మొదలుపెట్టాను. దాన్ని ఆయన తట్టుకోలేకపోయాడు. షూట్‌కు వచ్చి అందరిముందు నన్ను బాగా కొట్టేవాడు. ఉబిన్ అనే ఒక హెయిర్‌డ్రెస్సర్ నాకెంతో సాయం చేసింది. నాతో ఆయన ప్రవర్తన సరిగ్గా లేదని ఆమె గుర్తించింది. ఆమె నాకు ధైర్యం చెప్పింది. అలా మొదటిసారి 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడు లైంగిక వేధింపులు గురించి బయటకు వచ్చి మాట్లాడా. ఆ తర్వాత ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో మాకు తెలియదు. నేను కనుక్కోవాలనుకోలేదు. ఆ తర్వాత ఎప్పుడూ ఆయన్ని కలవలేదు. గతేడాది ఆయన మరణించాడని తెలిసినవాళ్లు చెప్పారు" అని ఖుష్బూ అన్నారు.

12 ఏళ్లకు థియోటర్లలోకి విశాల్ సినిమా

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్ధం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

డిఫరెంట్ అవతారాల్లో రాంచరణ్ : డైరెక్టర్ శంకర్

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్న ఈ మూవీ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో దూసుకెళ్తోంది. కాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.ఇది అంటున్నారు.. కాదు.. రామ నవమి అని అన్నాడు శంకర్. అందరూ సంక్రాంతి ముందుందని అనుకుంటున్నారు. కానీ అది రామ్ నవమి కాబోతోందంటూ సినిమా ఎలా ఉండబోతుందో శంకర్ హింట్ ఇచ్చేశాడు. ఈవెంట్‌లో శంకర్ మాట్లాడుతూ.. సినిమాలో రాంచరణ్ అద్భుతంగా నటించాడు. సినిమాలో మీరు స్టార్‌ను కాదు.. పాత్రను మాత్రమే చూస్తారు. రాంచరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ కోసమే జనాలు థియేటర్లకు వస్తారని భావిస్తున్నాను. చరణ్ ప్రతీ ఫ్రేమ్‌లోనూ అద్భుతంగా కనిపిస్తున్నాడు. రాంచరణ్ డిఫరెంట్ అవతారాల్లో కనిపించనున్నాడు. గేమ్‌ఛేంజర్‌లో ఐఎఎస్ పాత్ర కోసం గడ్డం లేని చిన్న హెయిర్‌స్టైల్‌ని కోరుకున్నాము. నేను అడిగిన ప్రతీ విషయాన్ని చేయడానికి చరణ్ ఒప్పుకున్నాడు. ఇక అప్పన్న పాత్ర గేమ్ ఛేంజర్‌కు గుండెకాయలాంటిది. సినిమా అంతా ఆంధ్రా సంస్కృతి ఉండేలా చూసుకున్నాం. ఆంధ్రా సంస్కృతిని తెరపైకి తీసుకురావడంలో ఆర్ట్ డైరెక్షన్ టీమ్ అద్భుతంగా పని చేసింది. రేసీ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా ఉంటుందని చెప్పుకొచ్చాడు. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ ట్రైలర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తిసురేష్

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది.

మగాళ్లు శృంగారం చేయకండి : చిన్మయి శ్రీపాద

చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్ని కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలీటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు ఫేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హోమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. "మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written